క్లుప్తంగా

పేదలకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

బీబీనగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను కేసీఆర్ చేస్తున్నారన్నారు. అంతకుముందు మహాదేవ్‌పురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటన

భువనగిరి : భువనగిరి పట్టణంలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. వర్షపు నీరు చేరిన పలు ఇళ్లను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

మోటకొండూర్: ఈ నెల 29న హైదరాబాద్‌లో లేబర్ కమీషనర్ ఆఫీస్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని హమాలీ కార్మికులతో కలిసి ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మామిడాల కనకయ్య, బాలయ్య, కృష్ణయ్య, తిరుమల్ ఉన్నారు.

కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

భువనగిరిటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయని భారతీయ మజ్దూర్ సంఘం నాయకులు అన్నారు. బుధవారం కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, జోగిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కంచర్ల రామకృష్ణారెడ్డికి పరామర్శ

ఆత్మకూరు(ఎం): ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిని బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

పెట్టుబడిదారీ విధానాన్ని అంతం చేయాలి

ఆలేరురూరల్ : కార్మికుల హక్కుల రక్షణ కోసం పెట్టుబడిదారీ విధానాన్ని అంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మేడే ఉత్సవాల కరపత్రాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, కొరుటూరి శ్రీనివాస్, పల్లె వెంకటేష్, సిద్దులు, కిండె వంకటేష్, దయ్యాల సంపత్, కుమార్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో బుధవారం మేడే ఉత్సవాల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, నాయకులు గొరిగె నర్సింహ, రమేష్, శివరాత్రి సమ్మయ్య, సత్యం, దుర్యోదన్, పర్నా సుదర్శన్,గొరిగె శంకరయ్య, లక్ష్మీనర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని బిడ్డతో మహిళ దీక్ష

ఆలేరురూరల్ : న్యాయం చేయాలని కోరుతూ ఓ వివాహిత తన బిడ్డతో కలిసి అత్తింటి ఎదుట ఆందోళనకు దిగింది. ఆలేరులో బుధవారం చోటు చేసుకున్న ఈ ఘటనపై బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ కేంద్రంలోని శివాజీనగర్‌కు చెందిన మైల భార్గవి అదే కాలనీకి చెందిన మైల మణికంఠ ప్రేమించుకుని 2021లో ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. భార్గవి గర్భం దాల్చడంతో మణికంఠ అబార్షన్ చేయించుకోవాలని వేధించాడు. గర్భం పోవడానికి టాబ్లెట్లు వేసుకోవాలని కోరగా భార్గవి వారించింది. దీంతో ఆమెను పుట్టింట్లో వదిలి హైదరాబాద్‌లో ఉంటూ మోహం చాటేశాడు. మధ్యలో పెద్దమనుషులతో రాజీ ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. భార్గవి అత్తమామ ఇంటికి వెళితే పట్టించుకోవడం మానేశారు. పాప పుట్టి సంవత్సరం కావస్తున్నా చూడడానికి రాలేదు. 20 రోజుల క్రితం భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. దీంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ అత్తింటి ఎదుట పెట్రోల్ డబ్బాతో అత్తింటి ఎదుట ఆందోళనకు దిగినట్లు భార్గవి వివరించింది. న్యాయం చేయకపోతే పెట్రోల్ పోసుకుని చనిపోతామని ఆవేదనవ్యక్తం చేసింది. భార్గవి ఆందోళన చేపట్టడంతో అత్తామామలు ఇంటికి తాళం వేసి పారిపోయారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



భువనగిరి : వినాయక చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్: తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 300 ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 72 కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారన్నారు. అంతకుముందు మార్కెట్ యార్డులోని తడిసిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్తా, రత్నపురం బలరాం, శ్రీశైలం, మాయ దశరథ, శివ, జనగాం కవితానర్సింహ్మాచారి, నల్లమాస వెంకటేశ్వర్లు, సంతోష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరకాల రమేష్, సాయినివాస్, అమెర్, రాకేష్, నవీన్, లతీఫ్ ఉన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

భువనగిరి : పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అన్నారు. మండలంలోని హన్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎనుగు బసవరెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణ, జంగారెడ్డి సుధాకర్, నర్సిరెడ్డి, అనిత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు దోనూరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ.శ్రీనివాసాచారి, తుమ్మల నర్సిరెడ్డి, మల్లెపల్లి లలిత, సుర్వి కిరణ్, దుర్గారెడ్డి, మహేందర్‌రెడ్డి, శంకరయ్య, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పలువురు సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు నర్సింహ్మ, ఎండి.పాషా, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఉప్మాగుల శ్రీనివాస్, అరిగె బీరప్ప, శంకర్‌రెడ్డి ఉన్నారు.



మోత్కూరు : ముశిపట్లలో తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు



ఆత్మకూరు(ఎం) : తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సంస్థాన్‌నారాయణపురం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో అకాలవర్షాలకు తడిసిన ధాన్యాన్ని బుధవారం పరిశీలించారు. ఆయనవెంట తొల్పునూరి శ్రీనివాస్, ఎండీ మైనొద్దీన్, తొల్పునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, మేడి భాషయ్య, అప్పం సురేందర్, మేకల రమేష్, ఆకుల శేఖర్, కుక్కడపు స్వామి, హరిక్రిష్ణ ఖలీమొద్దీన్, ఉపేందర్ ఉన్నారు.

వలిగొండ : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మండలంలోని పులిగిళ్లలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లెం సుదర్శన్ రెడ్డి,బుగ్గ చంద్రమౌళి, నర్సింహ,భిక్షపతి,అమరెందర్, మధు, సతిరెడ్డి, రఘునాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ముశిపట్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ కేమిడి మల్లేషం, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యంరెడ్డి, సూరం మల్లారెడ్డి, పైళ్ల రాంరెడ్డి, నేర్లకంటి సత్తయ్య, గనగాని నర్సింహ, ముత్యాలు, బీరయ్య, నరేందర్ రెడ్డి, మిర్యాల వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో..

మోత్కూరు : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు బయ్యాని రాజు డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో స్థానిక రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేర్వేరుగా పరిశీలించారు. వారివెంట నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, జంగ నాగయ్య, మేడబోయిన నర్సయ్య, నల్ల మదార్, బీసు అయోధ్య, సజ్జనం మనోహర్, అంజయ్య, ప్రకాష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

అడ్డగూడూరు : అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ధర్మారం లక్ష్మీదేవికాల్వ, అడ్డగూడూరు గ్రామాల్లో నేలకువరిగిన వరి పంటలను, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట లక్ష్మీదేవికాల్వ ఉపసర్పంచ్ గంగరాజు, వల్లంభట్ల రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, నాగం లక్ష్మారెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, రంగ శ్రీను ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పట్టణ నాయకుడు బండారు ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

మోటకొండూర్: పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఏసీ రెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మోర్చ మండల అధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, పీసరి తిరుమలరెడ్డి, ఎల్లేష్, సత్యనారాయణ, తండ కృష్ణగౌడ్, మహేందర్ ఉన్నారు.

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పనుమటి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాందాపురం,ఎదుల్లగూడెం,ప్రొద్దటూరు, టేకులాసోమారం,వలిగొండలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బంధారపు లింగ స్వామి,పద్మారెడ్డి, బంధారపు రాములు,కనతాల అశోక్ రెడ్డి, అనిల్ కుమార్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు



అడ్డగూడూరు : మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోటకొండూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



వలిగొండ : తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రైతులు

గుండాల : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు రైతులు బుధవారం గుండాల–రామారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ధర్నా వద్దకు వచ్చిన తహసీల్దార్‌కు కొట్టుక పోయిన ధాన్యాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి పి.సత్యనారాయణ, రైతులు అత్తి సత్తయ్య, బక్కయ్య, అంజయ్య, కొమురయ్య, భాగ్యమ్మ, రమా, లింగయ్య, సతీష్‌రెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న డి.రేపాక రైతులు

అడ్డగూడూరు : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని చొల్లరామారంలో తొర్రూరు -వలిగొండ రోడ్డుపై రైతుల ధాన్యం ఆరబోసి నిరసన వ్యక్తం చేశారు. మండంలో డి. రేపాక ఐకేపి కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలని వేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ దశరథ నాయక్‌కి వినతి పత్రం అందజేశారు . అదేవిధంగా మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ దశరథనాయక్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ సర్పంచ్ నారగోని అంజయ్య, ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, రవీందర్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

ఆత్మకూరు(ఎం): రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట నాయకులు నాతి రాజు, సోలిపురం అరుణ, తవిటి వెంకటేశ్వర్లు, మాద సత్తయ్య తదితరులు ఉన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

జిల్లావ్యాప్తంగా మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో కోతకు వచ్చిన వరి చేలు నేల వాలాయి. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దమయింది. పలు కొనుగోలు కేంద్రాల్లో వర్షపు నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో తీవ్ర జాప్యం చేయడంతోనే అకాల వర్షాలకు నష్టపోవాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మామిడి, నిమ్మ తోటల్లో కాయలు రాలిపోయాయి.

– సాక్షి, నెట్‌వర్క్



వలిగొండ : నాతాళ్లగూడెం మార్కెట్ యార్డులో నిలిచిన వర్షపు నీరు



చౌటుప్పల్ : వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు



రాజాపేట : పాముకుంటలో రాలిన మామిడి కాయలు చూపిస్తున్న రైతు



భూదాన్‌పోచంపల్లి : ఇంద్రియాలలో నేలకొరిగిన వరిచేను



మోత్కూరు మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతు



ఆత్మకూరు(ఎం): రహీంఖాన్‌పేటలో వర్షం నీటిలో కొట్టుకుపోయిన ధాన్యం



ఆలేరురూరల్ : తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న మహిళా రైతు



యాదగిరిగుట్ట రూరల్: చొల్లేరులో..

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భువనగిరి : మండలంలోని వీరవెల్లి, చందుపట్ల, గౌస్‌నగర్, ఎర్రంబెల్లి, రామచంద్రాపురం, బండసోమారం గ్రామాల్లో చందుపట్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆ సంఘం చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి,మహేందర్, స్వామి, బాలమ్మ, వెంకటేశ్వర్లు, శంకరయ్య, లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి, నందనం, బొల్లేపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ నరాల నిర్మల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు జక్క కవిత రాఘవేంద్రరెడ్డి, కడమంచి ప్రభాకర్, బుచ్చిరెడ్డి, సిరివేణికుంట సర్పంచ్ పడాల అనిత, ఎంపీటీసీ స్వప్న పాల్గొన్నారు.



భువనగిరి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనర్సింహా రెడ్డి

నమాత్‌పల్లి గ్రామంలో..

మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో వ్యాపన సంస్థ ద్వారా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో రైతులు కంబాలపల్లి జంగయ్య, నాగు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగరాజు, పుష్పమ్మ, దయాకర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎస్.లింగోటం, జైకేసారం, నేలపట్ల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సర్పంచ్‌లు చౌట వేణుగోపాల్, పారిజాతగోపాల్, సైదులు, ఎంపీటీసీలు తడక పారిజాతమోహన్, శ్రీశైలం, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంజయ్యగౌడ్, డైరెక్టర్లు పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, సీఈఓ ఎరుకల రమేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్‌లో..

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం, వెంకిర్యాల, రాఘవాపురం, రుద్రవెల్లి, చిన్నరావులపల్లి, భట్టుగూడెం, ముగ్దుంపల్లి, రావిపహాడ్, బ్రహ్మణపల్లి, జంపల్లి, అన్నంపట్ల తదితర గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, వెలుగు ఏపీయం శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు

రామన్నపేట : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు దోహద పడతాయని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల జలేందర్, కార్యదర్శి బండ్ల పవన్ అన్నారు. మార్చి నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎస్ఎస్ మణి, కంబాలపల్లి సాయికుమార్, ఉదయ్, నమ్రత్ పాల్గొన్నారు.

బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా నరేష్ చారి

బొమ్మలరామారం : బీజేపీ ఆలేరు నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన పాముల పర్తి నరేష్ చారిని నియమిస్తూ బుధవారం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణ ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా వెంకటేశ్

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిన్నం వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు స్వామి, పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహా రెడ్డి, శివకుమార్, వెంకటేష్, అశోక్, నర్సింహ్మ, రాములు, సంతోష్, బాలనర్సింహ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మార్పీఎస్ మున్సిపల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా లింగస్వామి

చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ మున్సిపల్ కమిటీ ప్రధానకార్యదర్శిగా లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోదుల లింగస్వామిని నియమిస్తూ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎర్ర శంకర్, బొడ్డు శ్రావణ్, స్వామి, మధు ఉన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

మోత్కూరు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం సీపీఆర్ విధానంపై వైద్యాధికారి ఎం.హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎస్ఐ కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ, శ్రీశైలం పాల్గొన్నారు.

స్వాగత తోరణం ఏర్పాటుకు భూమి పూజ

తుర్కపల్లి: మండలంలోని పల్లేపహాడ్ గ్రామంలోని శివాలయం స్వాగత తోరణం ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కుంభం జలంధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పాపిరెడ్డి సహకారంతో స్వాగత తోరణం నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, ఎట్టయ్య, సతీష్, సుగ్రీవచారీ, బాలక్రిష్ణ, గురువులు, మల్లయ్య పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్ నారాయణపురం : పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ రఘునాథస్వామి అన్నారు. మండలంలోని రాచకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన పోస్టల్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓగ్గు గణేష్ తదితరలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ : మండలంలోని నేలపట్ల గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు బుధవారం జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, సర్పంచ్‌లు చౌట వేణుగోపాల్, కొర్పూరి సైదులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.శోభారాణి, కౌన్సిలర్లు తాడూరి శిరీష, దండ హిమబిందు, బొడిగె అరుణ, సుల్తాన్ రాజు, అంగన్‌వాడీలు కె.అయిలమ్మ, సంధ్యారాణి, రూహిన్ సుల్తాన, పార్వతమ్మ, ఫర్హీన్‌సుల్తాన్ ఉన్నారు.

'మే డే వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం'

చౌటుప్పల్ : మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన సీఐటీయూ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ర్యాలీలు సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మేడే వేడుకలను అంతటా ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎండీ పాషa, ఆదిమూలం నందీశ్వర్, సంజీవరెడ్డి, బాలయ్య, దాసు, గడ్డం వెంకటేష్, దేవ, వెంకటేశం, యాదయ్య, సుజాత, నజ్మ, రవి, నర్సింహ, భిక్షపతి పలువురు నాయకులు తదితరులున్నారు.

మే డేను జయప్రదం చేయాలి

వలిగొండ : మే డేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మే డేకు సబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బలికే మొగులయ్య, ఆదిమూలం రమేష్, కనకబోయిన ఆంజనేయులు, సుద్దాల సాయి కుమార్, వెంకటేష్, సుదగాని మచ్చగిరి, సాయిలు, లచ్చయ్య, శివ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇంటి నిర్మాణం

- పనులు నిలిపివేయించిన అధికారులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో స్థల వివాదం కోర్టులో నడుస్తుండగా.. కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించి ఓ వ్యక్తి ఆ స్థలంలో ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండడంతో ఆ ఇంటి ముందు ఉన్న ప్రహరీని పంచాయతీ అధికారులు బుధవారం కూల్చివేయించారు. ఎంపీఓ చంద్రశేఖర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దకందుకూరు గ్రామంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ నూతనంగా ఇల్లు నిర్మిస్తున్నాడు. అయితే ఈ ఇంటి ప్రదేశం తనదని, అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని ముసలోజు లక్ష్మణాచారి హైకోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై పంచాయతీ అధికారులకు గతంలో నోటీసులు అందడంతో ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదు. ఇంటి నిర్మాణం చేపట్టవద్దని పలుమార్లు సదరు వ్యక్తికి నోటీసులు పంపినా అతను పట్టించుకోలేదు. కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించి ఇంటి నిర్మాణం చేపడుతుండడంతో హైకోర్టు నుంచి మరలా ధిక్కరణ నోటీసులు వచ్చాయి. దీంతో జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణ పనులను ఆపివేసినట్లు, ప్రహరీని కూల్చివేయించినట్లు ఎంపీఓ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ సుధాకర్ రావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.